# పోడు భూముల్లో విద్యుత్ సౌకర్యం

- ఐటీడీఏ పిఓ బి రాహుల్ చొరవ



**భద్రాచలం, జూన్ 7, ప్రజాజ్యోతి :** గిరిజనుల పోడు పట్టా భూముల్లో సాగు సాధ్యమయ్యేలా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లోని కొండరెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. వినాయకపురంలో 5.975 హెక్టార్లకు, గురువాయిగుండంలో 0.375 హెక్టార్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయనున్నారు. దీనిద్వారా 45 మంది గిరిజన రైతులకు మేలు జరగనుంది. ఫారెస్ట్ అనుమతులు ఇప్పటికే వచ్చాయి. విద్యుత్ శాఖ సర్వే కొనసాగుతోంది. రెవెన్యూ సమస్యలు లేకుండా పనులు వేగంగా సాగుతున్నాయి. ఇది రాష్ట్రంలో ఈ విధంగా ప్రారంభమైన మొదటి ప్రాజెక్టుగా నిలుస్తుంది. పంటల సాగు కోసం మోటార్లు నడిపే అవకాశం కల్పించేందుకు విద్యుత్ లైన్ కీలకంగా మారనుంది. పోడు భూములను సస్య శ్యామలంగా మార్చే దిశగా ఇది గిరిజన రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## భద్రాద్రి కొత్తగూడెం


ఆదివారం | 8 | జూన్ | 2025 ◆ పేజీలు : 4




- చిన్న పిల్లలకు ఫోన్ ఉంటేనే ముద్ద దిగేనా?
- పిల్లలకు వ్యసనంగా మారిన ఫోన్!
- ఫోన్, ట్యాబ్ వాడకంలో మునిగి తేలుతున్న బాలలు!
- ముమ్మాటికీ తల్లిదండ్రులే కారణమా?
- ఆట బొమ్మలకు బదులు సెల్ ఫోన్ ఇస్తున్న వైనం
- వినికిడి శక్తిపై ప్రభావం చూపుతుందంటున్న వైద్యులు!
- పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తప్పనిసరి



# బాల్యం బందీ

**ఇల్లందు, జూన్ 7, ప్రజాజ్యోతి:** ప్రస్తుత ఆధునిక యుగంలో గజిబిజి జీవితాలలో ఎవరికి వారే... యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగరీత్యా, వృత్తిరీత్యా, కుటుంబ వ్యవహారంలో బిజీగా ఉండి చిన్న పిల్లలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అప్పట్లో పిల్లలు అందరూ సరదాగా కలిసి వీరి వీరి గుమ్మడి పండు, అష్టా చమ్మా, కైలాసం, తొక్కుడు బిల్లా, దాగుడు మూతలు ఇలా చాలా ఆటలు సరదాగా ఆడుతూ.... నానమ్మ... తాతయ్య ఓడిలో కబుర్లు... కథలు వినేవారు. చందమామ రావే... జాబిల్లి రావే... కొండెక్కి రావే... గోగుపూలు తేవే... అంటూ గతంలో చిన్నారులకు గోరుముద్దలు తినిపించేవారు. అమ్మ లాలన... ప్రేమ అక్కడి నుండే అనుబంధంగా మారుతుంది. కానీ నేటితరం పిల్లలకు ఇవన్నీ పూర్తిగా దూరమయ్యాయి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయాయి. పిల్లలు అంతా టెక్నాలజీ తోనే స్నేహం చేస్తున్నారు. పుట్టి పుట్టగానే చిన్నారి చేతిలో సెల్ ఫోన్ పెడుతున్నారు. పైగా మావాడు ఫోన్ లేకపోతే అన్నం ముట్టుకోవడం లేదంటూ అదేదో గర్వంగా చెబుతుంటారు. తల్లిపాల కోసం ఏడవాల్సిన చిన్నారి చివరకు సెల్ ఫోన్ ను దూరం చేయగానే ఏడుస్తున్నాడు. ఇటువంటి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఎన్నో ఉన్నాయి. పిల్లలు సెల్ ఫోన్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వీలైనంతవరకు పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలి. తల్లిదండ్రులలో పూర్తిగా మార్పు రావాలి. పుట్టినప్పటి నుండి అమ్మ సాంగత్యంలో మాటలు,


మిగతా 2 లో...




# కార్పొరేషన్ పై అపోహలు వద్దు

- ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం
- విద్య, వైద్య రంగానికి రూ223, 42 కోట్ల నిధులు వెచ్చించాం
- 4787 కోట్లు ప్రతిపాదనలు పంపాను
- 800 మెగావాట్ల థర్మల్ కేంద్రం, మైలారం రాగి గనులు
- ఎయిర్పోర్ట్ ఏర్పాటయ్యే వరకు విశ్రమించను
- పర్యాటక రంగం, క్రీడారంగంలో నియోజక వర్గాన్ని అగ్ర భాగాన నిలుపుతా
- విలేకరుల సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 7, ప్రజాజ్యోతి :** ఇటీవల కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత కొంతమంది ప్రజలలో కార్పొరేషన్ పై ఉన్న సందేహాలను కొత్తగూడెం శాసన సభ్యులు సాంబశివరావు నివృత్తి చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పై ప్రజలు ఎలాంటి అపోహాలు


మిగతా 2 లో...


# కత్తులతో పొడిచి యువకుడి దారుణహత్య

- ఏంపీ కాలనీలో ఇరువర్గాల మధ్య గ్యాంగ్ వార్
- హత్య ఎందుకు చేశారన్న కోణంలో పోలీసుల విచారణ





**భద్రాచలం, జూన్ 7, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ఓ యువకుడు దారుణహత్యకు గురైన సంఘటన ఏఎస్సార్ కాలనీలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏఎస్సార్ కాలనీ, జగదీష్ కాలనీలకు చెందిన యువకులు కొందరు పట్టణ శివారులోని ఓ పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం రాత్రి ఘర్షణకు దిగారు. అయితే ఈ ఘర్షణ విషయాన్ని స్థానికులు ఎటపాక పోలీసులకు


మిగతా 2 లో...

## దళిత జర్నలిస్టులపై వివక్షత సరికాదు



భద్రాచలం టౌన్, జూన్ 7, ప్రజాజ్యోతి: తాము చేస్తున్న వృత్తిపట్ల నిబద్ధతతో పని చేస్తున్న దళిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ అన్నారు. భద్రాచలం మాల మహానాడు పట్టణ కమిటీ బర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎంసి కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. . ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఆలయంలో జరుగుతున్న పరిణామాల పై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## కార్పొరేషన్ పై అపోహలు వద్దు

(మొదటి పేజీ తరువాయి...)

పడవద్దు అని, కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పడినప్పటికీ పాల్వంచ నామకరణం ఎప్పటి మాదిరిగానే ఉంటుందన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పడటం వల్ల కొత్తగూడెం పట్టణంతో పాటు పాల్వంచ పట్టణానికి కూడా అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ ముఖ్య కార్యాలయాన్ని కూడా పాల్వంచలోని ఏర్పాటు చేసేందుకు తాను ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని , మౌలిక వసతులు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, విద్య,వైద్య రంగానికి రూ223,42 కోట్ల నిధులు రచించామన్నారు. 47,87 కోట్ల ప్రతిపాదనలు కూడా పంపేమని, రహదారులు తాగునీటి సౌకర్యంపై దృష్టి సారించామన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఎర్త్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్ మంజూరు ప్రధానమైన వీటిని సాధించగలిగామన్నారు. అదేవిధంగా పాల్వంచ కేంద్రంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రంతో పాటు, మైలారం రాగి గనులు, ఎయిర్ పోర్టు ఏర్పాటు చేసేవరకు తాను విశ్రమించానన్నారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు నీటితో జిల్లా పైర్లను తడిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజన చట్టాలకు ఎలాంటి ముప్పు ఉండబోదని, పాల్వంచకు ఉన్న గుర్తింపును కాపాడే బాధ్యత తనదేనన్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాల అభివృద్ధికి గాను పంచాయతీ రాజ్ నుండి 65 కోట్ల నిధులు మంజూరైనవని, రు, త్వరలోనే కొత్తగూడెంలో నిలిచిపోయిన 76 జీవో అమలకు, అదేవిధంగా పాల్వంచలో 444,727,817,999 సర్వే నెంబర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుందని, పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలలో ఆటోనగర్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కు 9, 23 కోట్ల నిధులు మంజూరైనవని, 55,3 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు, అదేవిధంగా జియో లాజికల్ పార్క్ ఏర్పాటుకు, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామన్నారు. ఐటి హబ్, ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాత్రికేయులకు బిపిఎల్ కింద ఇంటి స్థలాలను కేటాయించి తీరుతానని ఈ సందర్భంగా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పు శెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వెంకన్న, చెరుకూరి శేఖర్, ఆవుల సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ తో బాల్యం బంధీ!

(మొదటి పేజీ తరువాయి...)

నాన్న చేయి పట్టుకొని అడుగులు వేయటం నేర్చుకునే బాబు, పాప ఇప్పుడు తల్లిదండ్రులకు కాకుండా సెల్ ఫోన్ లకు దగ్గరవుతున్నారు. పిల్లవాడు ఏడిస్తే చాలు వాడు ఏది ఇస్తే ఏడుపు మానేస్తాడో అదే ఇస్తున్నారు. అదేంటో అందరికీ తెలిసిందే... సెల్ ఫోన్... పైగా మా అబ్బాయి ఫోన్ ఆఫ్ చేసి ఆన్ చేస్తాడు.. ఆటలు ఆడతాడు... మాకు కూడా చేతకాదు.. ఎన్ని తెలివితేటలు అంటూ తల్లిదండ్రులు తమ పిల్లల గురించి గొప్పగా చెబుతూ మోసపోతుంటారు. సోషల్ మీడియాతో ఎన్ని ప్రయోజనాలున్నాయో... దుష్ఫలితాలు అంతకుమించి ఉన్నాయనేది వాస్తవం. ఇప్పటికే అనేక సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ మాధ్యమాల ఉచ్చులో బాల్యం బంధీ అవుతుంది. ఇదే పెద్ద ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఐదేళ్ల లోపు చిన్నారులు సైతం సెల్ ఫోన్ అలవాటు పడడంతో మాటలు ఆలస్యానికి కారణాలుగా వీటిని నిర్ధారించారు. పుట్టినప్పుడు నుండి ఐదేళ్ల లోపు ప్రతి చినారులోనూ ఒక నిమిషానికి 7 న్యూరాన్లు ఒకదానికి ఒకటి సంబంధం ఏర్పరుచుకుంటున్నాయి. ఇది ఏర్పరచుకున్న సమయంలో అవి మెదడులో వీరికి శక్తికి, మాట్లాడడానికి అవసరమైన వాటిని అభివృద్ధి చేస్తాయి. ఈ ఐదేళ్ల లోపే అవి పెరిగే క్రమంలో అతడు చూస్తున్న దానిని గ్రహించాలని ప్రయత్నం చేస్తాడు. ఈ సమయంలో ఫోన్ ఇస్తే ఫోన్ లో వినబడే మాటలు వింటాడు. కానీ పెదాల కదలికలను గుర్తించలేడు. దీంతో వినికిడి శక్తి మామూలుగానే ఉంటుంది. దానిని మాటలుగా మార్చే ప్రక్రియ ఎదగదు.

### స్మార్ట్ సెల్ ఫోన్ లేనేది రోజు గడవదు

ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్ ఫోన్ అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్ ఫోన్ లేనిదే రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. నిదుర లేచినప్పటి, నిద్రకు ఉపక్రమించే వరకు ప్రక్కన స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందే. సగం పనులు దీనితోనే అవుతున్నాయంటే మాటలు కాదు. ఒకవైపు స్మార్ట్ ఫోన్ తో ఎన్ని ఉపయోగాలున్నాయో.. అంతకుమించి సమస్యలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలపై సెల్ ఫోన్ పెను ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం 99 శాతం మంది చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. చిన్నపిల్లలు ఈ ఫోన్ ల వల్ల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని కొన్ని అధ్యయనాల్లో తేలింది.

### వినికిడి శక్తిపై ప్రభావం

జంతువుల నుండి మనుషులను వేరు చేస్తుంది కేవలం మాటే..! అదే మాటనే భాషగా మార్చుకొని మానవుడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఈమాటకు ప్రధాన కారణం వినికిడి శక్తి. ఈ వినికిడి శక్తి అనేది చిన్నారుల్లో ఐదేళ్ల లోపే పూర్తిస్థాయిలో ఏర్పడుతుంది. ఈ ఐదేళ్ల లో దీని ద్వారానే మాట వస్తుంది. అనేక లోపాల కారణంగా చిన్నారుల్లో వినికిడి శక్తి కోల్పోతున్నారు. కానీ అన్నీ ఉండి వినికిడి శక్తి సక్రమంగా ఉండి మా అబ్బాయికి ఐదేళ్లు వచ్చినా మాటలు రావడం లేదంటూ వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో తల్లిదండ్రులు వెళ్తున్నారు. వారిని అన్నిరకాలుగా పరీక్షించిన వైద్యులు ఏ లోపం లేదని వినికిడి శక్తి 100 శాతం సక్రమంగా ఉందని చెప్పి వారు కూడా మాటలు ఎందుకు రావడం లేదని దానికి కారణాలు వెతుకుతున్నట్లు తెలుస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమందికి ఈ వింత వైద్యుల వద్దకు వచ్చిన సమస్యలతో పరిశోధించిన శాస్త్రజ్ఞులు నిర్ధారించిన విషయం ఒకటే అదే స్మార్ట్ ఫోన్...

### బుద్ధి మాంధ్యానికి కారణం..

మాటలు ఆలస్యం అయినవారు భవిష్యత్తులో బుద్ధి మాంధ్యానికి కూడా కారణం అవుతారని హెచ్చరిస్తున్నారు. అందువలన ఐదేళ్ల లోపు చిన్నారులకు ఎటువంటి స్మార్ట్ ఫోన్, వీడియో ప్లేయర్, కంప్యూటర్ చూసే అవకాశం ఇవ్వవద్దని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు రేడియో మాగ్నెటిక్ ఫ్రీక్వెన్సీ కారణంగా సెల్ ఫోన్ వింటే ఐదేళ్ల లోపు చిన్నారులలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కణితలు ఏర్పడుతాయని హెచ్చరిస్తున్నారు. కానీ అవన్నీ భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలు. ప్రస్తుతం ఫోన్ తో ప్రమాదం ఇప్పటికప్పుడే పొంచి ఉంది.

### మెదడుపై ప్రభావం..

పిల్లవాడు సాధారణంగా ఏడు గంటలు మెలకువగా ఉంటాడు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయినా గ్రహణ శక్తి ఉండే సమయం 7 గంటలు. ఈ 7 గంటల్లో రెండు గంటలు టచ్ ఫోన్ ఇచ్చిన సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడుపై ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ ఏడు గంటలకు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నారి కొత్త విషయాన్ని మాట్లాడడానికి ప్రయత్నించదు. అదే మాటలు ఆలస్యం రావడానికి కారణమవుతుంది.

### స్పీచ్ థేరపిస్ట్ శిక్షణ...

ప్రస్తుతం మన సమాజంలో 40 శాతం మంది చిన్నారులు ఐదేళ్ల లోపే టచ్ ఫోన్ చూస్తున్నారు. వీరిలో కనీసం 10 నుండి 20 శాతం మంది వినికిడి లోపం సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు అంచనాకు వచ్చారు. అందువల్ల తల్లిదండ్రులు ఈ అలవాటు ఉంటే వెంటనే మాన్పించడం, స్పీచ్ థేరపిస్ట్ ను కలిసి మాటలు మాట్లాడే ప్రక్రియను వేగవంతం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

### ఐదేళ్ల లోపు చిన్నారులకు సెల్ ఫోన్లు ఇవ్వవద్దు..

పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు ఫోన్ లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుతుంటారు. కానీ ప్రమాదాన్ని మాత్రం గుర్తించడం లేదు. సెల్ ఫోన్ చూపించడం వలన మాటలు ఆలస్యం అవుతాయని దాంట్లో సందేహం లేదు. తల్లిదండ్రులు మాట్లాడక, కేవలం ఆయాల సంరక్షణ, బేబీ కేర్ సెంటర్లలో ఉండడం, వారు వీడియోలు చూపించడం కారణంగా మెదడులో మాట్లాడే కణాలు అభివృద్ధి చెందక మాటలు ఆలస్యం అవుతాయి. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పీచ్ థేరపీ ద్వారా వారిని సాధారణ స్థితికి తెస్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఫోన్ చూపిస్తే ఆ పిల్లవాడు భవిష్యత్తు నాశనం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

### ఇలా అధిగమించవచ్చు...

మార్పు అనేది తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి. మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుండే ప్రారంభం అవ్వాలి. సెల్ ఫోన్ వాడడం తగ్గించాలి. అవసరం ఉంటే తప్ప ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు. అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు. అలాగే ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్ ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు బెడ్ రూమ్, డైనింగ్ లలో సెల్ ఫోన్ వాడకుండా ఉండాలి. అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడవద్దు. ప్రతిరోజు కొద్ది సమయం స్క్రీన్ లేని టైం గా డిక్లేర్ చేసుకోవాలి. ఇది ప్రతి ఇంట్లోనూ ఉండాలి. వీటి ద్వారా మెల్లమెల్లగా పిల్లలు యూజెస్ తగ్గుతుంది. చిన్నపిల్లలు సెల్ ఫోన్ ను వాడితే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి.

### సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి....

**డా. మోతీలాల్ పిల్లల వైద్య నిపుణులు**

చిన్నపిల్లలు మారాం చేస్తున్నారని వారి తల్లిదండ్రులు ఎక్కువగా సెల్ ఫోన్ ఇచ్చి అలవాటు చేస్తున్నారు. తద్వారా చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గజిబిజి జీవితంలో చిన్న పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే కాసేపు వారికి సెల్ ఫోన్ ను తల్లిదండ్రులు అలవాటు చేస్తున్నారు. సెల్ ఫోన్ అలవాటు చేయడం వల్ల వారి పెరుగుదలతో పాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లలు ఏడవకుండా తల్లిదండ్రులు ఫోన్లో వీడియోలు చూపిస్తుంటారు. దీంతో పిల్లలు ఏడుపు మానడానికి ఆనంద పడుతుంటారు. కానీ ప్రమాదాన్ని గుర్తించడం లేదు. ముఖ్యంగా మానసిక సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. పిల్లలకు మాటలు రావడం కూడా ఆలస్యం అవుతుందంటే సెల్ ఫోన్ లే ముఖ్య కారణం. మరి ముఖ్యంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పూర్తిగా సెల్ ఫోన్ ను దూరంగా ఉంచాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు కూడా సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకుంటే మంచిది. పిల్లల తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఫోన్ ను దూరంగా ఉంచి సరదాగా తోటి పిల్లలతో ఆటలు ఆడేలా చూడాలి. ఏది ఏమైనా సెల్ ఫోన్ వల్ల చిన్నారులకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరం చేసేందుకు తల్లిదండ్రులు సైతం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కత్తులతో పొడిచి యువకుడి దారుణహత్య

(మొదటి పేజీ తరువాయి...)

సమాచారం అందించడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టడంతో ఎవరికి వారు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ఏఎస్సార్ కాలనీకి చెందిన కణితి సతీష్ (24) ను జగదీష్ కాలనీకి చెందిన కొందరు యువకులు ఇంటికి వెళ్లి బయటకు పిలిచి మాట్లాడుతూ అకస్మాత్తుగా వారి వెంట తెచ్చిన కత్తులను బయటకు తీసి సతీష్ పై దాడిచేశారు. సతీష్ తో పాటు తన సోదరుడు రమణపై కూడా దాడిచేయడంతో ఒక్కసారిగా కేకలు వేశారు. దీంతో కుటుంబసభ్యులు, స్థానికులు అక్కడకు రావడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. రక్తపు మడుగులో ఉన్న వీరిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే చికిత్స పొందుతున్న క్రమంలో సతీష్ పరిస్థితి విషమంగా మారి మృతిచెందాడు. తన సోదరుడికి మాత్రం వైద్యం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా స్థానికులు మాత్రం సతీష్ వర్గంతో పాటు జగదీష్ కాలనీకి చెందిన మరో వర్గానికి గత రెండేళ్ల క్రితం వినాయకచవితి జరిగిన నాటి నుంచి తరచూ గొడవలు జరుగుతున్నాయని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఎవరు ఎక్కడ ఎదురుపడినా ఈ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇరువర్గాలు గ్యాంగ్వార్గా మారి ఘర్షణలకు పాల్పడుతున్నట్లు పోలీసులు సైతం ఆ కోణంలో విచారణ చేపట్టారు. జగదీష్ కాలనీకి చెందిన కొందరు యువకులను ఈ సంఘటనపై విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే హత్యకు గురైన సతీష్ ఆటోడ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యం మత్తులో జరిగిన వివాదమే సతీష్ హత్యకు దారి తీసినట్లు తెలుస్తోంది. అసలు సతీష్ కు వారికి మధ్య గొడవ ఎందుకు వచ్చింది... ఎవరు హత్య చేశారు... ఎందుకు చేశారనే కోణంలో భద్రాచలం పోలీసులు విచారణ చేపట్టారు. ఏదేమైనా రెండు గ్యాంగ్ల మధ్య జరిగిన గ్యాంగ్వార్ కారణంగా ఓ యువకుడి నిండుప్రాణం బలైందని స్థానికులు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారి ఈ ప్రాంతంలో ఈ సంఘటన సంచలనం కలిగించింది.

# ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యం

- మోడీ పాలన ప్రజలకు వివరించాలి
- బిజెపి నేత మాలోత్ గాంధీ నాయక్




**లక్ష్మీదేవిపల్లి జూన్ ప్రజాజ్యోతి** ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యమని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలత్ గాంధీ నాయక్ అన్నారు మోడీ పాలనలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నాయని పేర్కొన్నారు మోడీ పాలన అనేది ఎంతో పారదర్శకంగా సాగుతుందని చెప్పారు శనివారం మండల పరిధిలోని లాలు తండ గ్రామంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ [illegible] ఏళ్ల మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు అనంతరం గొడుగు శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి మోడీ [illegible] నెలలో చేసిన అభివృద్ధి గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు వివరిస్తూ మోడీ అందించే పథకాల గురించి వివరించాలని పేర్కొన్నారు అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ దేశంలో అమలు చేస్తున్నామని తెలిపారు ఉగ్రవాద రహిత దేశంగా చేసేందుకు మోడీ చర్యలు తీసుకుంటున్నారని ఉగ్రవాద స్థావరాలను ఎలా ధ్వంసం చేశారో ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూశాయని తెలిపారు బిజెపి మహిళ పక్షపాతి పార్టీ అని కుల మతాల అతీతంగా పనిచేస్తుందని బీసీ కమిషన్ చట్టబద్ధత కల్పించామని కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వానికి నక్కకు నాగలలోకానికి ఉన్న తేడా ఉందని అన్నారు ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తున్నారని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్ మాలోత్ లక్ష్మణ్ చంద్రగిరి రమాదేవి గోవిందా చారి ధనలక్ష్మి పారిపత్తి వెంకన్న మాలోత్ మహాలక్ష్మి తేజావత్ అరుణ పవన్ కళ్యాణ్ పూనం శివకృష్ణ బాదావత్ వినోద్ కుమార్ కదలి రఘు గౌరీ సంపత్ తండా సతీష్ పాసిని సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక




**టేకులపల్లి,జూన్07,ప్రజాజ్యోతి:** మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా పాత కమిటీని రద్దు పరచి నూతన కమిటీని ఎన్నుకున్నారు. బోడు,కొత్తూరు గ్రామంలో జరిగిన టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ పాస్టర్ పుష్ప రాజ్ చర్చిలో ఈ కార్యక్రమం నిర్వహించి నూతన కమిటీ టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గా పాస్టర్ జి రాజు రామ్ చందర్. జనరల్ సెక్రెటరీగా పాస్టర్ తవుడోజు బోయాజ్. వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ ఉండం నరేష్. జాయింట్ సెక్రటరీగా పాస్టర్ ఎం మార్కు. కోశాధికారిగా పాస్టర్ జి తిమోతి. కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బి అబ్రహం. సిస్టర్ కె స్వతంత్ర .గౌరవ సలహాదారులుగా పాస్టర్ ఎన్ దావీదు లను ఎన్నుకున్నారు. మండలంలోని సంఘాలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు. ఇంటి స్థలాలు ఇచ్చి మంజూరు చేయాలని. క్రైస్తవ సమావేశ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయగలరని, క్రైస్తవ సమాధుల స్థలం మండలంలో కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ రాజ్ ,పాస్టర్ దయాకర్, పాస్టర్ వి మార్కు ,పాస్టర్ పిల్లి అబ్రహం ,ఆంధ్రయ సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు.

## 14న మాలల మహా జాతర

**టేకులపల్లి, జూన్ 7, ప్రజాజ్యోతి :** ఈనెల 14న కొత్తగూడెం క్లబ్ లో జరుగు మాలల మహాజాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో సందర్శించి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై కార్యచరణ రూపొందించుకునేందుకు జాతరలో పాల్గొనాల న్నారు. ఐక్యమత్యంతోనే మన హక్కులను కాపాడుకునే వీలుందని, అందుకు అనుగుణంగా అందరు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పండగ ప్రసాద్, తమిదల బిక్షం, ప్రభు రాజ్, సుధాకర్, నాగరాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో మునిగి బాలుడు మృతి



**భద్రాచలం, జూన్ 7,ప్రజాజ్యోతి :** గోదావరిలో మునిగి బాలుడు మృతిచెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున భద్రాచలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి సీఐ నాగరాజు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. హైదరాబాద్ కు చెందిన స్వప్న, ధనుంజయ్ కుటుంబంతో పాటు బంధువులు పుణ్యక్షేత్రాల సందర్శన నిమిత్తం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు శనివారం వచ్చారు. తెల్లవారుజామున పవిత్ర గోదావరిలో స్నానం చేసేందుకు స్వప్న, ధనుంజయ్లు తన కుమారుడు అఖిల్(9), బంధువులతో కలిసి నదిలో దిగారు. స్నానం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా లోతు ఎక్కువగా ఉండటంతో అఖిల్ మునిగి గల్లంతయ్యాడు. దీంతో తల్లిదండ్రులతో పాటు బంధువులు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న గజ ఈతగాళ్లు బాలుడిని కాపాడేందుకు గోదావరిలో దూకారు. కాపాడే ప్రయత్నం చేసినా బాలుడు మృతిచెందడంతో అఖిల్ మృతదేహాన్ని గజ ఈతగాళ్లుకు ఒడ్డుకు తీసుకువచ్చారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాగరాజు సిబ్బందితో అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేశారు. బాలుడి మృతదేహం వద్ద తల్లితో పాటు కుటుంబసభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న హిందూ ఐక్య వేదిక



**ఇల్లెందు, జూన్ 7, ప్రజాజ్యోతి :** పట్టణంలోని స్టేషన్ బస్తీ లోని పెంకు ఫ్యాక్టరీ ప్రాంతం నుండి శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న సుమారు 50 గోవులను హిందూ ఐక్యవేదిక నాయకులు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న ఐక్యవేదిక నాయకులు స్టేషన్ బస్తీ లోని పెంకు ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి చూసి నిర్ధారించుకోని స్థానిక సీఐ బత్తుల సత్యనారాయణకు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకోని గోవులను తరలించడానికి సిద్ధంగా ఉన్న లారీని పట్టుకుని కేసు నమోదు చేసి పాల్వంచలోని గోశాలకు తరలించారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు







**ఇల్లందు, జూన్ 7, ప్రజాజ్యోతి :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నేత దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున సామూహిక మత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారన్నారు. త్యాగనిరతికి బక్రీద్ పండగ నిదర్శనమన్నారు. పేద, ధనిక అనే భేదం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదర సోదరీమణులు అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ ను జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు..





**అన్నపురెడ్డిపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి:** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు.ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. మసీదులు,ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే తరలి వెళ్లారు.ముక్తి,మోజోన్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో కొత్త బట్టలు ధరించి పండుగ వాతావరణంలో వారి వారి ఇళ్ళలో కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ఆనందంగా గడిపారు. ప్రార్థనల అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

# వైద్యశాలలో మందుల కొరత లేకుండా చూడాలి

**ఇల్లందు, జూన్ 7, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సింగరేణి వైద్యశాలలో మందుల కొరత లేకుండా చూడాలని ఏఐటీ యూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య కోరారు. శనివారం ఇల్లందు సింగరేణి ఏరియా హాస్పిటల్ డిసిఎంఓకు ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు సరిపడా మెడిసిన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో మందుల కొరత, ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి తీస్తూ కంపెనీకి రూ. వేల కోట్ల లాభాలు తీసుకువస్తే యాజమాన్యం సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేస్తుందని ఆరో



పించారు. సింగరేణి కార్మికులు ప్రతికూల వాతావరణంలో గనులలో పని చేస్తూ అనారోగ్యలకు గురవుతున్నారని, వారితో పాటు రిటైర్డ్ కార్మికులకు సిపిఎంఆర్ఎస్ స్కీమ్ క్రింద వైద్య సౌకర్యాలు అందించే ఒప్పందం ఉందని, దానిని అమలు చేయాల్సిన బాధ్యత యాజమాన్యానికి ఉందని గుర్తు చేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియా ఆసుపత్రుల లో నెలకోసారి బీపీ, షుగర్, గుండె సం బంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మందుల కోసం 60 యేళ్ళ వయసు పైబడిన రిటైర్డ్ కార్మికులు 100-200 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సింగ రేణి ఆసుపత్రులకు రావడం వలన ఆర్థిక, శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున కరీంనగర్, వరంగ ల్, హైదరాబాద్ లలోని సింగరేణి రిఫరల్ ఆసుపత్రులలో మందులు అందించే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో నెల రోజులకు సరిప డా మందులు ఇచ్చేవా రని, ప్రస్తుతం వారం నుంచి పది రోజులకు సరిపడే మందులు అందిస్తున్నారని, ఎందుకని సదరు విశ్రాంత కార్మికులు ప్రశ్నిస్తే మందుల కొరత వల్ల అని సంబంధిత ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది సమాధానం చెబుతున్నారన్నారు. ఈ మందుల కొరతకు అధికారుల అలసత్వమే కారణమని, వెంటనే అట్టి మందుల కొరతను తీర్చి అన్ని ఏరియా ఆసుపత్రులలో కనీసం రెండు నెలలకు సరిపడా మందులు స్టాక్ ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాల ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం మెయిన్ హాస్పటల్ తో పాటుగా ఇల్లందు ఏరియాల్లో ఖాళీగా ఉన్న రేడియాలజిస్ట్, 175 టెక్నికల్ స్టాఫ్, ఆప్తమాలజీ, ఎక్స్-రే పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని, అట్టి ఖాళీలను వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఇల్లందు బ్రాంచి ఉపాధ్య క్షులు దాసరి రాజారాం, నాయకుడు ప్రసాద్ రెడ్డి, హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 7, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఉదయం నుంచి స్వామి వారికి సుప్రభాత సేవ,అభిషేకము, అష్టోత్తరము, గోత్రనామర్చనలు, పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని సాంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలతో కళ్యాణం జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కలయుగ దైవాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు.



## మన ఊరు పిల్లల్ని మన బడిలోనే చేర్పించాలి



**టేకులపల్లి,జూన్07,ప్రజాజ్యోతి :** మన ఊరు పిల్లల్ని మన బడిలోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు భానోత్ వీరన్న కోరారు. టేకులపల్లి మండలం వాగొడ్డు తండాలో శనివారం బడిబాటను నిర్వహించారు. పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రైవేట్ పాఠశాలల ఫీజు భారం తగ్గించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య అందిస్తారని పేర్కొన్నారు.దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని , ప్రభుత్వ బడులను కాపాడాలని,విద్యార్థులకు నోట్ పుస్తకాలు,వర్క్ బుక్ లు ఉచితంగా అందిస్తున్నారని, విద్యార్థుల సమగ్ర వీకాశానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్స్ ఉన్నారని తల్లిదండ్రులకు తెలియజేసి , ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని , తల్లిదండ్రుల ఆశలను ప్రైవేట్ విధ్యవ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని , చదువల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ మధ్య వృత్యాసం లేదని మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని , పిల్లల మానసిక ఆరోగ్యనికి , వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని తెలియజేశారు.

## కాటమయ్యను దర్శించుకున్న యువజన అధ్యక్షులు నరేష్..



**అన్నపురెడ్డిపల్లి,జూన్ 7, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల గౌడ్ ల ఆరాధ్య దైవం అయిన కాటమయ్య దేవాలయాన్ని ఎంతో సుందరంగా నిర్మించి పెంట్లం గ్రామంలో నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినది. మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రమణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలో ఎంతో ఉత్సాహంగా యువకులు, గ్రామ ప్రజలు, మహిళలు దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుందని అన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వందల మందికి అన్న ప్రసాదం అందించడం చాల శుభ పరిణామం అని అన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , జూన్ 7(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భద్రాద్రి లో భక్తిశ్రద్ధలతో బక్రీద్

**భద్రాచలం టౌన్, జూన్ 7, ప్రజా జ్యోతి :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ ఈద్గా లో వేలాది మంది



ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ సహనం, త్యాగానికి ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగ అని వ్యాఖ్యానించారు. భారతదేశ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, మతసామరస్యాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. పహల్గాం ఘటన నిరసిస్తూ భద్రాచలంలో ముస్లిం సోదరులు ప్రదర్శించిన ఐక్యతను గుర్తు చేశారు. భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, షఫీ, అజీమ్, సలీం, అక్బర్, సర్ఫరాజ్, అలీం ఖాన్, ఆలీ పాషా, మస్తాన్, నవాబ్, అక్బర్, రహీం, ముజమిల్,సలీం, కరీముల్లా,పాష, అసద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా ఫసియుద్దీన్ తెగువ ఆదర్శనీయం : ఎస్.జె.కె. అహ్మద్

**పాల్వంచ(రూరల్), జూన్ 07,ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని,విద్యార్థి సంఘ నాయకుడిగా కీలక పాత్ర పోషించిన బాబా ఫసియుద్దీన్ తెగువ యువతకు స్ఫూర్తిదాయకమని నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ .జె.కె. అహ్మద్ తెలిపారు.శనివారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో బాబా ఫసియుద్దీన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ .జె.కె.అహ్మద్ కేక్ కట్ చేసి,బాబాకు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధిలో గతంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ గా,ప్రస్తుత బోరబండ కార్పొరేటర్ గా బాబా చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు.బాబా నేతృత్వంలో బోరబండ అభివృద్ధికి మరిన్ని పనులకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు



ఎం.డి. మంజూర్,మాజీ కౌన్సిలర్ ఎం.డి. ఆరిఫ్,సంఘ సభ్యులు సయ్యద్ అక్బర్, ఎం.డి.అబ్దుల్ రజాక్,జిల్లేపల్లి స్టాలిన్,వేలాద్రి,చిమ్మి నాయుడు, రామనాయుడు,రమణమ్మ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.